News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :122 | ఖమ్మం | బుధవారం, జూన్ 19, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం

- ఏటీసీలుగా ఐటీఐల అప్‌గ్రేడ్... మల్లేపల్లి ఐటీఐలో రేవంత్ రెడ్డి శంకుస్థాపన
- సమాజం చాలా వేగంగా అధునాతన టెక్నాలజీ వైపు దూసుకెళ్తోందన్న రేవంత్ రెడ్డి
- యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ
- మారిన పరిస్థితులకు అనుగుణంగా ఏటీసీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడి



సీకే న్యూస్ హైదరాబాద్ : ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మల్లేపల్లి ఐటీఐలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ కు భూమి పూజ చేశారు సీఎం రేవంత్. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. స్కిల్ డెవలప్మెంట్ కోసమే ఐటీఐని ఏటీసీగా మారుస్తున్నామని చెప్పారు. 50 కోట్లతో మల్లేపల్లిలో ఏటీసీని నిర్మిస్తున్నామని తెలిపారు.
పదేండ్లుగా ఐటీఐలు నిరుపయోగంగా మారాయన్నారు సీఎం రేవంత్ . యువతనకు నైపుణ్యాన్ని అందిస్తే ప్రపంచంతో పోటీ పడగలరని చెప్పారు. 40 లక్షల మంది నిరుద్యోగులు బాధపడుతున్నారని తెలిపారు. సాంకేతిక నైపుణ్యమే ఉద్యోగ అవకాశాలకు దారి చూపెడుతుందన్నారు. సర్టిఫికెట్లు జీవన ప్రమాణాలను పెంచవని.. ప్రపంచంతో పోటీపడాలంటే సర్టిఫికెట్లతో పాటు సాంకేతికత అవసరమన్నారు. విద్యార్థులకు విద్య, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తాము పాలకులం కాదు..సేవకులం అని అన్నారు. రూ. 2324 కోట్లతో 64 ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నామని చెప్పారు రేవంత్. సాంకేతికతను అందించడానికి ముందుకొచ్చిన టాటాను అభినందిస్తున్నామన్నారు.

వివరాలు 2లో..

# ఎన్డీఏ నేతలు మాతో టచ్ లో ఉన్నరు

- కేంద్ర ప్రభుత్వం ఎప్పుడైనా కూలిపోవచ్చు
- ఆ కూటమి బలహీనంగా ఉంది
- చేతులు కట్టేసిన పరిస్థితుల్లోనూ కొట్లాడి గెలిచాం
- వివక్షలేని పరిస్థితులుంటే'ఇండియా'దే అధికారం
- ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ

సీకే న్యూస్ హైదరాబాద్ : ఎన్డీయే కూటమిలోని నేతలు కొంతమంది తమతో టచ్‌లో ఉన్నారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ అన్నారు. ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... నరేంద్రమోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశముందన్నారు. కూటమి బలహీనంగా ఉందని, ఏ చిన్న సమస్య తలెత్తినా ప్రభుత్వం కూలిపోవచ్చంటూ

వివరాలు 2లో..



# మీ వల్ల సర్కారుకు చెడ్డపేరొస్తోంది

## ప్రభుత్వ అనుమతి లేకుండా సొంత నిర్ణయాలా?

మద్యం కంపెనీల విధానాలను ఎలా ఖరారు చేస్తారు?

విచారణ జరిపి సమగ్ర నివేదిక సమర్పించండి

అధికారులకు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి ఆదేశం



హైదరాబాద్: తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కీలకమైన బాధ్యతల్లో ఉన్నవారు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవాలని, సొంత నిర్ణయాలు తగవని అధికారులను హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయంలో మంత్రి నాలుగు గంటల పాటు అధికారులతో సమీక్షించారు. ఇటీవల ఎక్సైజ్ శాఖలో చోటుచేసుకున్న పరిణామాలపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మద్యం కంపెనీల అనుమతుల విషయంలో జరిగిన పరిణామాలను మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. మద్యం కంపెనీల అనుమతుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురాకుండా బేవరేజ్ కార్పొరేషన్ అధికారులే విధివిధానాలను ఎలా ఖరారు చేస్తారని మండిపడ్డారు.దీనిపై సంజాయిషీ ఇవ్వాలని, విచారణ జరిపి సమగ్ర నివేదికను సమర్పించాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్,

వివరాలు 2లో..

# ఛత్తీస్ గఢ్ తో ఒప్పందం వల్ల రూ. 2,600 కోట్ల నష్టం



## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చాం

విద్యుత్ శాఖ మాజీ అధికారి రఘు

సీకే న్యూస్ హైదరాబాద్ : చత్తీస్ గఢ్ తో విద్యుత్ ఒప్పందాల వల్ల 2,600 కోట్ల రూపాయల నష్టం జరిగిందని విద్యుత్ శాఖ మాజీ అధికారి రఘు తెలిపారు. ఇవాళ జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఎదుట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్టు చెప్పారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాలపై తమ వద్ద ఉన్న సమచారాన్ని కూడా అందించామని చెప్పారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడారు. ఛత్తీస్ గఢ్ తో తొలుత వెయ్యి మెగా వాట్ల సరఫరాకు ఒప్పందం జరిగితే అది సప్లయ్ కాలేదని, తర్వాత తెలు సుకొని మరో వెయ్యి మెగావాట్లకు ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తరువాత తెలుసుకొని రద్దు

వివరాలు 2లో..



# పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

- అర్హులైన రైతులకు ఏటా రూ.6 వేల సాయం
- రూ.2 వేల చొప్పున ఏడాదిలో మూడుసార్లు అందజేత
- రైతుల ఖాతాల్లో రూ.20 వేల కోట్లు జమ చేసిన మోదీ
- మొత్తం 9.26 కోట్ల రైతులకు లబ్ధి

వివరాలు 2లో..

# అభివృద్ధి పేరిట నిబంధనల ఉల్లంఘన

- కేంద్రం చెప్తున్నా వినలేదు
- పోలవరం పూర్తయితే భద్రాద్రి పవర్ ప్లాంట్ మునుగుతుంది
- జనసమితి అధ్యక్షుడు కోదండరాం



సీకే న్యూస్ హైదరాబాద్ :కేసీఆర్ సర్కార్ అభివృద్ధి పేరుతో నిబంధనలను ఉల్లంఘించిందని తెలంగాణ జనసమితి అధినేత కోదండరాం చెప్పారు. కేంద్ర ప్రభుత్వం చెప్తున్నా కేసీఆర్ తొందర పాటు నిర్ణయం వల్ల ఛత్తీస్ గడ్ ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు. కనీస జాగ్ర త్తలు తీసుకోకుండా భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్లాంట్స్ ఏర్పాటు చేశారని చెప్పారు. పోలవరం పూర్తి అయితే భద్రాద్రి పవర్ ప్లాంట్ మునుగు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటి ప్రభు త్వం ఖర్చులు తగ్గించుకునే ప్రయత్నం చేయలేద న్నారు. కేసీఆర్ అనుసరిస్తున్న పద్ధతి కరెక్ట్ కాదని, ఇప్పటికీ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా రని విమర్శించారు. ఆర్థిక పరమైన అంశాల్లో కేసీఆర్ కొద్ది మందికే లాభం చేకూరే విధంగా నిర్ణయాలు ఉన్నాయన్నారు.



# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు

మంత్రి సత్యకుమార్ యాదవ్

సీకే న్యూస్ హైదరాబాద్ : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గారాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు వైద్య విద్య శాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలో ని ధర్మవరం నియోజకవర్గంలో మంత్రి వర్యులు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. సాయంత్రం సమయంలో ధర్మవరం ఆర్ అండ్ బి అతిథి గృహమునందు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ

వివరాలు 2లో..

# ఏపీని ఎయిర్‌లైన్ హబ్‌గా మారుస్తాం

సీకే న్యూస్ హైదరాబాద్ : దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎయిర్‌లైన్ హబ్‌గా మారుస్తామని పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. మంగళవారం శ్రీకాకుళంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'మూడోసారి ఎంపీగా ప్రజలు గెలిపించారు. చంద్రబాబు

వివరాలు 2లో..



# కష్టాలు తీరుస్తా.. అండగా ఉంటా..



సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రజాదర్బార్‌తో కష్టాల్లో ఉన్న ప్రజలకు స్వాంతన లభిస్తోంది. వివిధ సమస్యలపై తనని కలవడానికి ఉండవల్లిలోని సీఎం నివాసం వద్దకు వస్తున్న ప్రజలకు యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ 'మీ కష్టాలు తీరుస్తా.. అండగా ఉంటా..' అంటూ భరోసా ఇస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో

వివరాలు 2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసు: అంతా 'ఇన్నోవేషన్' నుంచే..

- కంపెనీ డైరెక్టర్ ఇండ్లు, ఆఫీసుల్లో సిట్‌సోదాలు
- 3 సర్వర్లు, హార్డ్‌డిస్కులు సీజ్
- ఇన్నోవేషన్‌ల్యాబ్ ప్రతినిధుల స్టేట్‌మెంట్లు రికార్డు
- పోలీసుల దర్యాప్తు ముమ్మరం

సీకే న్యూస్ హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎస్ఐబీకి టెక్నికల్ సపోర్ట్ అందించిన ఇన్నోవేషన్ ల్యాబ్‌లో హార్డ్ డిస్క్‌లను సిట్ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కంపెనీ డైరెక్టర్ పాల్‌రవికుమార్‌కు చెందిన బెంగళూరు, హైదరాబాద్ ఇళ్లలో.. ఆఫీసుల్లో తనిఖీలు నిర్వహించారు. ఇన్నోవేషన్ ల్యాబ్ ఆఫీసుల నుంచి మూడు సర్వర్లు, ఐదు మినీ డివైజ్‌లు, హార్డ్ డిస్క్‌లతో పాటు రవికుమార్ ఇంట్లో దాచిన హార్డ్ డిస్క్‌లను సైతం సిట్ సేకరించినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో ల్యాబ్ సీనియర్‌మేనేజర్ రాగి అనంతచారి, సాఫ్ట్ వేర్?ఇంజినీర్ ఓలేటి సీతారాం శ్రీనివాస్ స్టేట్మెంట్లను సైతం సిట్ రికార్డు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిందితుడు ప్రణీత్ రావు ఈ ల్యాబ్ సహకారమే తీసుకున్నట్లు ఇదివరకే నిర్ధారణ అయ్యింది. అంతేకాదు.. ప్రతిపక్ష నేతల ఇళ్లతో పాటు మూడు జిల్లాల్లో ల్యాబ్ మినీ కంట్రోల్ రూమ్ ఏర్పాటులో రవికుమార్ కీలక పాత్ర పోషించినట్లు సిట్ నిర్ధారించుకుంది. ఈ క్రమంలో తాజాగా సేకరించిన టెక్నికల్ ఎవిడెన్స్ సేకరణ దర్యాప్తును మలుపు తిప్పుతాయా అనే ఉత్కంఠ నెలకొంది. మరోవైపు రవికుమార్‌ను విచారణ చేపడతారా? నోటీసులు ఏమైనా జారీ చేశారా అనే విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది.



# తొలిసారి సచివాలయానికి పవన్

- మొదటి పేజి తరువాయి

శాఖకు సంబంధించిన అంశాలు, జగన్ పాలనలో పంచాయతీల పాలన కుంటుపడడం.. గ్రామాల్లో విపరీతంగా పేరుకుపోతున్న చెత్త గుట్టల సమస్యను పరిష్కరించే మార్గాలు.. గ్రామాల్లో సమస్యలు వంటివి ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. సుమారు రెండు గంటలపాటు చంద్రబాబు చాంబర్లో పవన్ గడిపారు. అంతకుముందు ఉప ముఖ్యమంత్రిగా తొలిసారి అమరావతిలో అడుగుపెట్టిన పవన్‌కు.. రాజధాని రైతులు అపూర్వ స్వాగతం పలికారు. జనసేన కార్యాలయం నుంచి బయల్దేరిన ఆయన్ను తాడేపల్లి నుంచి మందడం వరకూ పూల వర్షంలో ముంచెత్తారు.

**సచివాలయంలో సంద దే సందడి**

ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ సచివాలయంలోకి రావడంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. మందడం నుంచి ఆయన సచివాలయంలోకి ప్రవేశించగానే ఉద్యోగులంతా ఆయన్ను చూసేందుకు నాలుగు బ్లాకుల నుంచీ బయటకు వచ్చారు. ఘనంగా స్వాగతం పలికారు. జై పవన్, జై జనసేన అంటూ వారు నినాదాలు చేశారు. ఆయన వాస్తవానికి రెండో బ్లాకులో తనకు కేటాయించిన చాంబరును పరిశీలించడానికి వచ్చారు. కానీ ఆయన రెండో బ్లాకు వద్దకు వచ్చేసరికి ఆ ప్రాంతమంతా ఉద్యోగులతో నిండిపోయింది. దీంతో తన చాంబరును పరిశీలించకుండానే మొదటి బ్లాకుకు వె ళ్లి సీఎంను కలిశారు. కాగా.. ఉప ముఖ్యమంత్రిగా పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం 11 గంటల తర్వాత బాధ్యతలు తీసుకుంటారని మంత్రి కందుల దుర్గేశ్ విలేకరులకు తెలిపారు.

# కష్టాలు తీరుస్తా.. అండగా ఉంటా..

- మొదటి పేజి తరువాయి

సమస్యలు చెప్పుకొనేందుకు సీఎం జగన్ నివాసం వద్దకు వెళ్లిన ప్రజలకు నిరాశే ఎదురయ్యేది. కానీ, ఇప్పుడు ఎటువంటి ఆంక్షలు లేకుండానే నేరుగా సీఎం చంద్రబాబు నివాసానికి చేరుకుని లోకేశ్‌కు తమ సమస్యలు విన్నవించుకుంటున్నారు. ఆంక్షలు విధించకుండా లోపలికి పంపించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటున్న యువనేత వారందరికీ మనోధైర్యాన్నిస్తూ అండగా ఉంటానని భరోసా ఇస్తున్నారు.

**పింఛన్లు, ఇళ్లస్థలాలు ఇప్పించండి..**

మంగళగిరికి చెందిన 70 ఏళ్ల గుంటూరు వెంకటసుబ్బమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళవారం లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్యనగర్‌కు చెందిన బి దుర్గాప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించాలని, తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరికి చెందిన చిల్లపల్లి వీరమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థిక సాయం చేయాలని కోరారు.

టి జయమణి అనే మహిళ తనకు ఆపేసిన ఒంటరి మహిళ పెన్షన్‌ను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని మంగళగిరి కొప్పురావూరు కాలనీకి చెందిన గంజి లత విజ్ఞప్తి చేశారు. మీ-సేవ వ్యవస్థపై ఆధారపడిని వారికి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ-సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1,600 కేసులను రద్దు చేయాలని అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడంతోపాటు 23 శాతం వేతన సవరణ, 9 నెలల జీతాలు పెండింగ్ వంటి సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఎంసీపీ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బీటెక్ చదివిన తన కుమారుడికి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి దుర్గామల్లేశ్వరి కోరారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు

- మొదటి పేజి తరువాయి

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎయిమ్స్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని, అందుకు అవసరమైన మౌలిక వసతులను మెరుగు పర్చడంతో పాటు సిబ్బందికూడా సమకూర్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. అత్యంత ప్రధాన మైన ఆరోగ్య రంగాన్ని గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యం చేసిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ తో పాటు పలు కేంద్ర ప్రాయోజిక పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎటు వంటి వాటా ఇవ్వకుండా వచ్చిన నిధులను కూడా దారి మళ్లించడం జరిగిందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో కోర్టులు మొట్టికాయలు మొట్టినా, కేంద్రం పెనాల్టీ వేసిని గత ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్య దోరణిలో వ్యవహరించిందన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని కూడా నీరుగార్చే విధంగా అమలు పర్చారన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకోకుండా అనుబంద ఆసుపత్రులను అభివృద్ది పర్చకుండా, మౌలిక వసతలు కల్పించ కుండా తొందరపాటు చర్యగా రాష్ట్రంలో వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు.

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎంతో చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో పనిచేసే ప్రభుత్వాలు వచ్చాయని, ప్రజల మనోభావాలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభుత్వాలు పనిచేస్తూ రాష్ట్రాభివృద్దికి తద్వారా దేశాభివృద్ది శక్తి వంచ లేకుండా కృషిచేస్తాయని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ అభివృద్దిలో అన్ని స్థాయిలోని అధికారులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మంత్రిగా ఒక బాధ్యత. ధర్మవరం నియోజకవర్గంలో పలు సమస్యలు నా దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈరోజు ధర్మవరం నందు ప్రజలు నాకు బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ధర్మవరం ప్రజల సమస్యలను నా బుజస్కందాల్లో వేసుకుని వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

# కౌరవ సభ స్థానంలో గౌరవ సభ

కౌరవ సభ స్థానంలో కొలువయ్యే గౌరవ సభ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తుందని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులేనని మంగళవారం ఎక్స్‌లో పేర్కొన్నారు. 'నాడు నిజం గెలవాలి కార్యక్రమంలో ప్రజల ఆవేదన చూశాను. వారి బాధలు విన్నాను. నాటి పాలకుల అణచివేతను అర్థం చేసుకున్నాను. కోరుకున్నట్లుగానే అద్భుతమైన ప్రజాతీర్పుతో ప్రజాపాలన మొదలైంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచామన్నంత సంతోషంగా ఉన్నారు. స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు.



నాడు జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తున్నారు. అశాంతితో బతికిన ప్రజల మనసులు తేలిక పడ్డాయి. మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్‌పై ధైర్యంగా ఉన్నారు. ఇది నా మనసుకు ఎంతో సంతోషాన్నిచ్చింది. ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుంది. కూటమి ప్రభుత్వంలో.. చంద్రబాబు పాలనలో.. అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుంది. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి, వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయి. బాబు దీక్ష, పట్టుదలతో పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి ముందడుగు వేస్తుంది. ప్రాణాలు పణంగా పెట్టి, పని చేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుంది. ప్రజలు ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందనే పూర్తి నమ్మకం నాకుంది' అని పేర్కొన్నారు. పోలవరం పరిశీలనకు వెళ్లిన చంద్రబాబు ఫొటోలను తన పోస్టుకు జత చేశారు.

# కారు రివర్స్ చేస్తూ లోయలో పడ్డ యువతి..

**మహారాష్ట్రలో కారు ప్రమాదం.. యువతి మృతి**

**డ్రైవింగ్ రాకున్నా కారు నడపడంతో యాక్సిడెంట్**

**క్లచ్ నొక్కి స్లో చెయ్యాలంటూ స్నేహితుడు చెబుతుండగానే ఘోరం**

డ్రైవింగ్ రాకున్నా సరదాగా కారు నడిపిన ఓ యువతి ప్రమాదవశాత్తూ లోయలో పడిపోయింది. రివర్స్ చేస్తుండగా కారు కంట్రోల్ తప్పి కొండ పై నుంచి కిందపడింది. దీంతో కారు నుజ్జునుజ్జు కాగా యువతి అక్కడికక్కడే చనిపోయింది. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ సమీపంలో ఉన్న సులిభంజాన్ హిల్స్ లో చోటుచేసుకుంది దారుణం. స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన యువతి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. ఔరంగాబాద్ కు చెందిన శ్వేతా దీపక్ సురవాసె (23) తన స్నేహితులతో కలిసి కారులో సులిభంజాన్ హిల్స్ కు సోమవారం విహారయాత్రకు వెళ్లింది. కొండపైకి చేరుకున్న తర్వాత అక్కడ ఫొటోలు దిగుతూ సంతోషంగా గడిపిన శ్వేత.. తాను కారు నడుపుతుండగా వీడియో తీయాలని కోరింది. డ్రైవింగ్ రాకున్నా కారు స్టార్ట్ చేసి నెమ్మదిగా రివర్స్ చేసింది. స్నేహితుడు సూచనలు చేస్తుంటే నెమ్మదిగా వెనక్కి వెళ్లింది. కొండ అంచుకు వెళుతుండగా శ్వేత పొరపాటున ఎక్స్ లేటర్ మరింత రైజ్ చేసింది.

దీంతో కారు వేగం పుంజుకుంది. వీడియో తీస్తూ కారు పక్కనే నడుస్తున్న యువకుడు శ్వేతను హెచ్చరిస్తూ క్లచ్ నొక్కాలని చెబుతుండగానే ఘోరం జరిగింది. కొండ అంచుకు చేరుకున్న కారు దాదాపు 300 అడుగుల పై నుంచి కింద పడిపోయింది. ఈ ప్రమాదంలో కారు మొత్తం నుజునుజ్జుగా మారింది. డ్రైవింగ్ సీటులో ఉన్న శ్వేత స్పాట్ లోనే చనిపోయింది. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.



## ఉప్పల్ స్టేడియం కరెంట్ బిల్లు రూ.1.64 కోట్లు చెల్లింపు

హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం కరెంట్ బిల్లు రూ.1.64 కోట్లు చెల్లించారు. ఈ మేరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్మోహన్ రావు తెలిపారు. 2015 నుంచి దాదాపు రూ.1.64 కోట్ల కరెంట్ బిల్లు బకాయిపడగా ఐపీఎల్ సమయంలో మొదట రూ.15 లక్షలు చెల్లించినట్లు చెప్పారు. మిగతా మొత్తాన్ని నాలుగైదు వాయిదాల్లో చెల్లించుదామని భావించామన్నారు. అయితే హెచ్‌సీఏ పేరు ప్రతిష్టలను దృష్టిలో పెట్టుకొని మొత్తం ఒకేసారి చెల్లించినట్లు చెప్పారు. రూ.1 కోటి 48 లక్షల రూపాయల పైమొత్తాన్ని చెక్ రూపంలో టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీకి అందించారు. ఐపీఎల్ సందర్భంగా విద్యుత్ బిల్లు పెండింగ్‌లో ఉందనే కారణంతో క్రికెటర్లు ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో కరెంట్ కట్ చేసి అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

ఐటీ రంగంలో ప్రతి నలులగురిలో ఒకరు తెలుగు వాళ్లు ఉన్నారన్నారు. త్వరలో రాష్ట్రంలో నలుమూలలా ఏటీసీలు ఏర్పాటు చేస్తామన్నారు. నిరుద్యోగలుకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం అందిస్తామన్నారు. నిరుద్యోగులకు నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పిస్తామని చెప్పారు. ఐటీఐలను ఎంత అభివృద్ధి పరిస్తే అంత మంచిదన్నారు. ఐటీఐలు ఇంతకు మందు వేరు ఇపుడు వేరు.. ఇక ముందు ఐటీఐలను తానే పర్యవేక్షిస్తానని చెప్పారు రేవంత్.

## పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

రైతులకు తోడ్పాటు అందించేందుకు కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ఏడాదిలో మూడు విడతలుగా ఆర్థిక సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం రూ.6 వేలు అందిస్తుండగా, ఒక్కో విడతలో రూ.2 వేల చొప్పున అందిస్తున్నారు. తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ నేడు పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్ లోని తన నియోజకవర్గం వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో మోదీ ఈ నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. మొత్తం 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.20 వేల కోట్లు జమ చేశారు. 2019లో పీఎం కిసాన్ పథకం ప్రారంభించాక ఇప్పటివరకు 16 విడతల్లో నిధులు విడుదల చేశారు. ఇవాళ 17వ విడత నిధులు విడుదల చేశారు.

## ఎన్డీఏ నేతలు మాతో టచ్ లో ఉన్నరు

- మొదటి పేజి తరువాయి

సంచలన వ్యాఖ్యలు చేశారు. అదే జరిగితే ఓ మిత్ర పక్షం మరో వైపు తిరగక తప్పదన్నారు. రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. ప్రధాని మోదీ విద్వేషాలను రెచ్చగొట్టి ఇప్పుడు ఫలితాలు పొంది ఉండొచ్చని అన్నారు. ఈసారి ప్రజలు ఆయన ఆలోచనను తిరస్కరించారని పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేని పరిస్థితులు ఉంటే కనుక ఇండియా కూటమి తప్పక మెజార్టీ దక్కించుకొని ఉండేదని వ్యాఖ్యానించారు. చేతులు కట్టేసిన పరిస్థితుల్లో తాము పోరాడామని రాహుల్ అన్నారు. ఆ సమ యంలోనూ ప్రజలు ఇండియా కూటమికి మంచి స్థానాలు ఇచ్చారని వ్యాఖ్యానిం చారు. బీజేపీ పదేండ్లుగా అయోధ్య గురించే మాట్లాడుతూ వస్తోందని, కానీ అదే అయోధ్యలో ఆ పార్టీ ఓడిపోయిందని రాహుల్ గుర్తు చేశారు.

## ఏపీని ఎయిర్‌లైన్ హబ్‌గా మారుస్తాం

- మొదటి పేజి తరువాయి

మరింత నమ్మకం ఉంచారు. దేశంలో ప్రధానమంత్రితో కలుపుకొని 30మంది కేంద్రమంతులతో ఉన్న పరిచయాలతో రాష్ట్రానికి శాఖల వారీగా నిధులు తీసుకువస్తాను. రాష్ట్రాన్ని హబ్‌గా మారుస్తాం. భోగాపురం ఎయిర్‌పోర్టు నత్తనడకన ఇంతవరకు పనులు జరిగాయి. మూడు నెలల్లో ఎయిర్‌పోర్టు పనులను పూర్తిచేయించి జాతికి అంకితమిస్తాం" అని స్పష్టం చేశారు.

## ఛత్తీస్ గఢ్ తో ఒప్పందం వల్ల రూ. 2,600 కోట్ల నష్టం

- మొదటి పేజి తరువాయి

చేసుకోవా లని ప్రయత్నిస్తే కుదరలేదన్నారు. చత్తస్ గఢ్ ఒప్పందం రెగ్యులేటరీ కమిషన్ ఒప్పదం పొందలేదని చెప్పారు. ఇరు రాష్ట్రాల డిస్కంలు మాత్రమే ఎంవోయూ చేసుకున్నాయని చెప్పారు. బీహెచ్ఈఎల్ కాంపిటేటివ్ బిడ్డింగ్ లో 2013-2014 88శాతం ఉంటే తర్వాత జీరోకు పడిపోయిందని చెప్పారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన యాదాద్రి ప్లాంట్ తొమ్మిదేండ్లయినా పూర్తి కాలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీహెచ్ఈఎల్ సబ్ క్రిటికల్ టెక్నాలజీని రుద్దిందని చెప్పారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ కోసం వాడిన యంత్రాలు సరైనవి కావదని అన్నారు. గోదావరిలో ఫ్లడ్ ఎక్కువైతే పవర్ ప్లాంట్ పై ప్రభావం పడుతుందని చెప్పారు. సాంకేతిక పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ వల్ల రవాణా చార్జీల భారం పడుతుందని చెప్పారు. ఈ విషయాలన్నీ కమిషన్ కు వివరించినట్టు చెప్పారు.

## మీ వల్ల సర్కారుకు చెడ్డపేరొస్తోంది

- మొదటి పేజి తరువాయి

ఎండీ శ్రీధర్, జీఎం అబ్రహాంను మంత్రి ఆదేశించారు. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధికారుల సొంత నిర్ణయాల వల్ల ఎక్సైజ్ శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగిందని, దీనివల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని చెప్పారు. కాగా, మాదక ద్రవ్యాలు, గంజాయి, అక్రమ మద్యం, కల్తీ కల్లు, గుడుంబా తయారీ, సరఫరా, అమ్మకాలపై నిరంతరం నిఘా పెట్టాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. అక్రమ మద్యం తయారీ, సరఫరాదారులు, విక్రేతల నెట్‌వర్క్ సమాచారాన్ని తయారు చేయాలని మంత్రి ఆదేశించారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి.

- భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు పెంచాలి.
- అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి.
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 18,**200 పడకల ఆసుపత్రిగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి చెందినా కావలసిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం, సరిపడా స్టాఫ్ లేకపోవడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్ష పండులా ఉన్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభమైనందున విష జ్వరాలు, అంటు వ్యాధులు, ప్రభలే అవకాశం ఉందని అందువల్ల ముందస్తుగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని ఆయన అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్న భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక వైద్య పరికరాలు లేక నర్సింగ్ స్టాఫ్ లేకపోవడంతో పేదలకు సక్రమంగా వైద్యం అందడం లేదని ఆయన అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాచలం హాస్పిటల్ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ గృహాలను అర్హులైన పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శివర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి ,ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, జి లక్ష్మీకాంత్, ఎస్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**కల్లూరు గ్రామ రైతు వేదిక లో కల్లూరు మండలానికి చెందినా మొత్తం 52 మంది లబ్ది దారులకు 1,00,116 /- చొప్పున 52,06,032/- రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులు ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందించినరు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఎమ అర్ వో ఎండీఓ అర్ ఐ ఏస్ ఐ మరియు ఎంపీటీసీ , కల్లూరు మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుగా లావుడియ రాజు,చింతల శివ,కుకుట్ల శివాని....



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 18:**ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ప్లినరి సమావేశం లో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నుండి లావుడియ రాజు,చింతల శివ, కుకుట్ల శివాని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతామని,జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసం అదే విధంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం పోరాడుదామని,ప్రైవేటు విద్యా సంవత్సరంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకునే విధంగా,అనుమతి లేకుండా అడ్మిషన్ ప్రారంభిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలపైన,ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు అయ్యే విధంగా,పెంచిన మెస్ కాస్మోటిక్ చార్జిల జీవోను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని విద్యా హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా పోరాడుతామని తెలిపారు.నూతనంగా ఏర్పడిన ఈ ప్రభుత్వం విద్యారంగంపై దృష్టి పెట్టి ప్రభుత్వ బడులు బలవపేతం కోసం చర్యలు చేపట్టాలని,ప్రకటనలకే కాకుండా ఆచరణలో కూడా ఉండాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం,రానున్న రోజుల్లో బలమైన పోరాటాల నిర్వహించమన్నారు..

# డ్యూటీకి రాకుండా మస్టర్ పడితే వేటు అటెండెన్స్ పడ్డాక ఆఫీసు దాటితే ఉపేక్షించేది లేదు.

- క్రమశిక్షణ, సమయ పాలన పాటించని ఉద్యోగులు, అధికారుల పై కఠిన చర్యలు.
- భూగర్భ గనుల్లో రోజూ అధికారులు పని ప్రదేశాలు తనిఖీ చేయాలి.
- కంపెనీ మనుగడ సాగాలంటే పని సంస్కృతి మరింత మెరుగుపడాల్సిందే.
- సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 18,**సింగరేణి లో ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించిన సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఇప్పుడు కంపెనీలో పని సంస్కృతిని పెంచేందుకు కీలక చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కార్యాలయాల్లో ఉద్యోగులు, అధికారుల సమయ పాలనపై ప్రత్యేక దృష్టి సారించారు. గనులు, కార్యాలయాల్లో పనిచేస్తున్న కొందరు డ్యూటీలకు రాకున్నా కూడా మస్టర్ పడుతున్నట్లు.. మరి కొందరు మస్టర్ పడి బయటకు వెళుతున్నట్లు నిఘా వర్గాల ద్వారా వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. అలాగే భూగర్భ గనుల్లో పని ప్రదేశాలను సంబంధిత అధికారులు రోజూ తనిఖీ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.

సింగరేణిలో ఉద్యోగులు, అధికారులంతా కూడా ఇకపై రోజూ తప్పనిసరిగా బయో మెట్రిక్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని.. దీనిపై ఆయా ఏరియా జీఎంలు, విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భోజన విరామం పూర్తయిన తర్వాత నిర్ణీత సమయంలో మళ్లీ సీట్లలో కూర్చొని పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లంచ్ బ్రేక్ లో చాలా మంది మూడు గంటల పాటు విరామం తీసుకోవడం ద్వారా తమ పనులు/ ఫైళ్లు పెండింగ్ లో ఉంటున్నాయని పలువురు సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆయన సెక్యూరిటీ విభాగం ద్వారా నివేదికలు తెప్పించుకున్నారు. గతంలో సింగరేణి ఆసుపత్రులలో, డిస్పెన్సరీల లో వైద్యులు, సిబ్బంది సకాలంలో విధులకు రాకపోతే మెమోలు జారీ చేసిన ఆయన ఇప్పుడు సమయ పాలనను పాటించని వారిపైనా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. సింగరేణిలోని ప్రతి ఉద్యోగి, అధికారి కచ్చితమైన సమయపాలన పాటించాలని, డ్యూటీలో చేరిన తర్వాత బయటకు వెళ్ళటం గాని, పని చేయకుండా కూర్చోవడం గాని చేయకూడదన్నారు. ఈ విషయంలో ఎంతటి పెద్ద వారైనా, పలుకుబడి ఉన్నవారైనా సరే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బొగ్గు ఉత్పత్తి చేస్తున్న కార్మికులు ఎనిమిది గంటలు పనిచేస్తున్నారని.. వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను నిర్వర్తించే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు. అలాగే కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులలో కొందరు ఏదో ఒక కారణం చూపి , తాము పనిచేసే కార్యాలయాలను వదిలి వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధి పతులపై చర్యలు ఉంటాయన్నారు. దీనిపై నిఘా విభాగం నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా ఇతర రంగాల్లోకి అడుగులు పెడుతోందని.. కంపెనీ ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఎంతో ఉందని.. ఇందులో ఉద్యోగులు, అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అత్యవసరమన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ రంగంతో పోటీ పడుతున్న మన సంస్థ మనుగడ సాగాలంటే పని గంటలను సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఒక క్రమశిక్షణ గల సంస్థగా సింగరేణిని రూపుదిద్దడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎక్కువ మంది కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సంస్థ పట్ల అభిమానంతో, వేరెవరో చెప్పే అవసరం లేకుండానే తమకు ఇచ్చిన పనిని అంకిత భావంతో పూర్తి చేస్తున్నారని, డ్యూటీ సమయం మొత్తం పని చేస్తున్నారని, అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కానీ కొందరు విధులకు గైర్హాజరవుతూ, మస్టర్ పడికూడ బయటకు వెళ్లడం లేదా డ్యూటీలో ఉండి కూడా పనిచేయకుండా ఉంటున్నారని, ఇలాంటి వారి వల్ల ఇతరులు కూడా పాడైపోయే అవకాశం ఉందనీ హెచ్చరించారు. పని సంస్కృతిని దెబ్బతీస్తే యాజమాన్యం కఠిన చర్యలు తీసుకుంటుందని.. అవసరమైతే క్రమశిక్షణ లేని ఉద్యోగులను విధుల నుంచి తొలగించడానికి వెనకాడబోమన్నారు.

కార్పోరేట్ లో 32 మంది ఆలస్యంగా%%సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఆదేశాల మేరకు సింగరేణి సెక్యూరిటీ విభాగం వారు మంగళవారం ఉదయం కొత్తగూడెం లోని సింగరేణి కార్పోరేట్ ఆఫీసులో ఉద్యోగులు విధులకు వచ్చే సమయాన్ని, భోజనానికి వెళ్లే సమయాలను రికార్డు చేశారు. ఆలస్యంగా వచ్చిన 32 మంది ఉద్యోగుల వివరాలను సంబంధిత శాఖలకు పంపించారు. ఆయా విభాగాల అధిపతులు వారిని మందలించారు. ఇకపై నిరంతర ప్రక్రియగా సమయ పాలనను నమోదు చేయడం జరుగుతుందని సీఎండీ స్పష్టం చేశారు. ఉద్యోగుల పని సంస్కృతిని పరిశీలించేందుకు అన్ని ఏరియాల జీఎంలు కార్యాలయాల్లో, గనుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ సి అంజిరెడ్డి జన్మదిన వేడుకలు



**సి కె న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం**/ తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ సి అంజిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా బిహెచ్ఎల్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మరియు సాయి నగర్ కాలనీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది అనంతరం సంగారెడ్డి జిల్లా వివిధ ప్రాంతాల నుండి అనేకమంది ప్రజా ప్రతినిధు లు సీనియర్ నాయకులు అంజిరెడ్డి ని శాలువా పూలదండలతో సన్మానించి కేక్ కట్ చేయించి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి కొలుకూరు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి, అధికార ప్రతినిధి డా. రాజు, దేశి పాండే, నరేందర్ రెడ్డి, శంషాబాద్ రాజు, నరసింహారెడ్డి, బొల్లారం మున్సిపల్ అధ్యక్షులు ఆనంద్ కృష్ణారెడ్డి, భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు నందా రెడ్డి, వెంకటేష్, మల్లేష్, రాములు, రత్నం, నాగేశ్వర్, లక్ష్మణ్, ఎల్లారెడ్డి, కనకరాజు, బసవమ్మ, గీత, నారాయణ లక్ష్మణ్ గౌడ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు

## భళా... గిరి బిడ్డ...!

- జాతీయస్థాయిలో ప్రతిభ.
- అథ్లెటిక్స్ పోటీలో భద్రాచలం గిరిజన గురుకులం విద్యార్థినికి రజత పతకం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 18,**జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలో భద్రాచలం గిరిజన గురుకులం కు చెందిన విద్యార్థిని అద్వితీయ ప్రతిభ కనబరిచింది. రజత పతకాన్ని సొంతం చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చత్తీస్గడ్ రాష్ట్రం బిలాస్ పూర్ లో 19వ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు జూన్ 15,16, 17 వ తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకులానికి చెందిన హెచ్ఇసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి శ్రీ తేజ పాల్గొని రజత పతకాన్ని కైవసం చేసుకుంది. మారుమూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ గిరిజన విద్యార్థిని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తన ప్రతిభ చాటటం విశేషం. తమ కళాశాలకు చెందిన శ్రీ తేజ జాతీయస్థాయిలో రాణించటం పట్ల భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వర రాజు, భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ నుంచి పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన భద్రాచలం గురుకులం కు చెందిన శ్రీ తేజను గిరిజన గురుకులాల సెక్రటరీ కే సీతామహాలక్ష్మి ప్రత్యేకంగా ప్రశంసించినట్లు ప్రిన్సిపాల్ ఎం దేవదాసు ఈ సందర్భంగా వెల్లడించారు.

## నీట్ 2024 ఫలితాల అవకతవకలపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలి..

- నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలి పి డి ఎస్ యు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 18,**నీట్ 2024 పరీక్ష ఫలితాలపై పరీక్ష ఫలితాల అవకతవకల పై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకై ఫలితాల్లో స్కామ్ జరిగినట్లుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆరోపిస్తున్నరాని, ఒకే పరీక్ష కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు 720 కి 720 మార్కులు రావడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని , ఒక్కో పరీక్ష పత్రం లీకేజీలో లక్షల రూపాయలు చేతులు మారాయని, లక్షలాది మంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని, ఒకే పరీక్ష కేంద్రంలో 67 మందికి ఎలా టాప్ ర్యాంకులు ఎలా వస్తాయని , సుప్రీంకోర్టులో కూడా పలు పిటిషన్లు దాఖలు అయ్యాయని , నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 14న విడుదల చేయాల్సింది ఎన్నికల ఫలితాల రోజే 4 న ఎందుకు విడుదల చేశారని వీటన్నిటిని చూస్తే ఫలితాల్లో స్కామ్ జరిగిందని స్పష్టంగా అర్థం అవుతుందని, కావున సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.

## జాతీయ నులి పురుగుల నివరణ దినోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలి.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**మంగళ వారం మండల అధికారి నాగేశ్వరావు అధ్యక్షతన మండల టాస్కఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది .

ఈ సమావేశంలో జూన్ 20 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా 1సం నుండి 19సం పిల్లలు అందరకు అల్బినదాజోల్ మాత్రలు వేయటం జరుగుతుంది.ఆ రోజు మాత్రలు వేసుకోని వారికి జూన్ 27 మోపుప్ రోజు వేయటం జరుగుతుంది అని,

సత్తుపల్లి మండలం పరిధిలో గాల అన్ని అంగన్వాడీ, స్కూల్స్ మరియు కాలేజీ లలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

మన మండలంలో 21300 మంది పిల్లలు ఉన్నారు అని మండల అధికారులు తెలిపీనారు. అందరం ఈ కార్యక్రమం లో పాల్గొని 100% పిల్లలకు టాబ్లెట్ అందేవిధంగా చూడగలరు అని మండలం అధికారులకు కొరినారు.



# కొత్తగూడెం ఏరియాలో అంతర్గత ఈపి ఆపరేటర్ డ్రైవింగ్ ప్రోఫిషియన్సీ టెస్ట్ నిర్వహణ.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 18,**కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫె ఎజయశంకర్ గ్రౌండ్ మంగళవారం కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు రీజియన్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈపి ఆపరేటర్ డ్రైవింగ్ ప్రోఫిషియన్సీ టెస్ట్ ను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సెలక్షన్ కమిటీ కన్వీనర్ గా ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటిరెడ్డి, సెక్రెటరీ గా డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, మెంబర్ గా డిజిఎం (ఐఈ) ఎన్.యోహాన్ మరియు సబ్జెక్టు ఎక్స్పర్ట్ గా ఏరియా ఇంజనీర్ ఎజిఎం (ఈ%ఇ%ఎం) వి. దుర్గా ప్రసాద్ మరియు హెడ్ ఆఫీసు నుండి కార్పొరేట్ పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ వ్యవహరించారు. బే ఇన్చార్జ్ లుగా సీనియర్ పిఓ జి. సంఘమిత్ర, వి. అజయ్ మరియు ప్రాక్టికల్ టెస్ట్ ఇన్చార్జ్ గా ఎ. ఉపేందర్ బాబు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఇన్చార్జిలుగా డివైపిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం. మురళి, గార్లు వ్యవహరించారు. ప్రతి అభ్యర్థిని వారి యొక్క హాల్ టికెట్ మరియు ఐడెంటిటీ కార్డును పరిశీలించి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి శ్రీనివాసరావు పర్యవేక్షణలో సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేసి డ్రైవింగ్ టెస్ట్ కు అనుమతించారు.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ అంతర్గత ఉద్యోగులకు వారి విద్యార్హత మరియు వృతి నైపుణ్యాతను ప్రోత్సహిస్తుందని అందులో బాగంగా ఈపి ఆపరేటర్ పోస్ట్ లను అర్హత కలిగిన ఉద్యోగులను ధరఖాస్తులను స్వీకరించి వారికి డ్రైవింగ్ ప్రోఫిషియన్సీ టెస్ట్ నిర్వహిస్తుందని ఇందులో అర్హత సంపాదించిన ఉద్యోగులకు తేదీ.30.06.2024 న వ్రాత పరీక్ష నిర్వహిస్తారని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి వారికి కేటాయించిన పనిని కచ్చితమైన నిబద్ధతతో మరియు రక్షణతో నిర్వహించి సంస్థ అభివృద్ధికి కృషిచేయాలని ఆదేశించారు. అనంతరం డ్రైవింగ్ ప్రోఫిషియన్సీ టెస్ట్ కు హాజరైన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

డ్రైవింగ్ ప్రోఫిషియన్సీ టెస్ట్ కొరకు కొత్తగూడెం, మణుగూరు, ఎల్లందు మూడు ఏరియాల నుండి మొత్తం 80 మంది అభ్యర్థులకు గాను 79 మంది అభ్యర్థులు హాజరైనారు వీరిలో 38 మంది అభ్యర్థులు ఈ డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం జరిగింది 41 మంది అభ్యర్థులు ఈ డ్రైవింగ్ పరీక్షలు అర్హత సాధించలేకపోయారు. ఈ కార్యక్రమం ఉదయం 5.00 గంటలకు మొదలై సాయంత్రం 7:00గంటల వరకు కొనసాగిస్తారు.

ఈ కార్యక్రమంలో ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, గుర్తింపు సంఘం ఏఐటియూసి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు, ప్రతినిధ్య సంఘం ఐఎన్టి యూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పి సత్యనారాయణ, ఎన్ శ్రీనివాస్, కిషోర్, అరవింద్, ఉమర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా మిషన్ భగీరథ కమిటీ అధ్యక్షులుగా కోమల్ల స్వామి.

- సుంకిశాల గ్రామం ఏకగ్రీవ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 18.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కోమల్ల స్వామి నీ. జిల్లా మిషన్ భగీరథ కమిటీ అధ్యక్షులుగా కోమల స్వామి నీ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రవ్వ బంగారయ్య కార్యదర్శిగా మారుపాక కరుణాకర్. సహాయ కార్యదర్శిగా బల్లం అశోక్ ప్రధాన కార్యదర్శిగా ఆడేపు బిక్షపతి కోశాధికారిగా యూసఫ్. మరియు 14 మంది మెంబర్లును ఎన్నుకున్నారు. అధ్యక్షులు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మెషిన్ భగీరథ కు సంబంధించిన సమాజ సేవకు సంబంధించినవి మంచి పనులకు నా సహకారం అన్నివేళలా ఉంటుందని మాట్లాడినారు.

## పెన్షన్లపై గందరగోళం. ప్రభుత్వ 6 గ్యారంటీలు నెరవేరున?

**భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



**సి కె న్యూస్ :**కేశంపేట్ మండలం సంతాపూర్ గ్రామం లో బీజేపీ నాయకుడు కర్రేడ్ల నరేందర్ రెడ్డి గ్రామ పెన్షన్ దారులతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు.వచ్చిన ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుంది. వితంతు మరియు వికలాంగులకు పెన్షన్ 4000 కు పెంచుతామని చెప్పి ఇప్పుడు పెంచకుండా వారిని మోసం చేస్తుంది. మాకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని పెన్షన్ దారులు డిమాండ్ చేయడం జరుగుతుంది. వచ్చే నెల నుండి ప్రతి ఒక్క పెన్షన్ నిదారునికి 4000 రూపాయలకు పెంచి మరియు ఒక ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉన్న ఇద్దరికీ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని. అన్నారు. రైతుబంధు ఎకరాకి రూ,15000 చెల్లించాలి అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేయాలని ఇప్పుడు ఎంతోమంది చనిపోవడం, జరిగింది పెళ్లిళ్లు కావడం జరిగింది, పిల్లలు పుట్టడం జరిగింది, రేషన్ కార్డులు అప్డేట్ లేకపోవడం వల్ల చాలా మంది నష్టపోవడం జరుగుతుంది.

అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని లేకపోతే భారతీయ జనతా పార్టీ హామీలు నెరవేర్చే వరకు పోరాటాలు చేస్తూ కాంగ్రెస్ పై ఒత్తిడి తెస్తుందని హెచ్చరించడం జరుగుతుంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## తెలంగాణ మహిళల పాలిట వరం కళ్యాణ లక్ష్మి పథకం.

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మంగళవారం సత్తుపల్లి పట్టణం , సత్తుపల్లి మండలానికి చెందిన %ూ% మొత్తం 96 మంది లబ్ది దారులకు 1,00,116 /- చొప్పున 96,11,136/- రూపాయలు విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులు ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

అందజేసినరు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కౌన్సిలర్స్



, మండలం, గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కుక్కలు బాబోయ్ కుక్కలు.!

- షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని కుక్కల బెదద..?
- సోమవారం రాత్రి ఇంటి ముందు బాలునిపై కుక్కల దాడి...?
- చిన్నపిల్లలు వృద్ధులు వాహనదారులపై దాడి చేస్తున్న వీధి కుక్కలు
- కొంతమంది కుక్కలను పెంచుతూ.. వీధిలోకి వదిలేసి.. ఇతరులకు ఇబ్బందుల కు గురి చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు
- సోమవారం రాత్రి ఇంటిమందు ఉన్న బాలుని కుక్కలు దాడి చేసి విపరీతంగా కరిచినవి

**సి కె న్యూస్ :**షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోన శునకాలు (వీధి కుక్కలు) భారీగా పెరిగిపోతున్నాయి. సోమవారం రాత్రి ఇంటి ముందు ఉన్న బాలుని విపరీతంగా కరిచి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసిన విధి కుక్కలు .రాత్రిపూట ఒంటరిగా వెళ్లే వారిపై అలాగే మోటార్ సైకిళ్లపై వెళ్లే వాహనదారులపై దాడులకు పాల్పడుతున్నవి, గుంపులు గుంపులుగా ఎగబడి దాడి చేస్తూ కాలనీలో బైపాస్ రోడ్డు పక్కన దూరంగా ఉన్న పశువుల కొట్టల దగ్గర లేగ దూడలను ఆవులను గొర్రె మేక పిల్లలను కాటేస్తున్నావి. పెంపుడు కోళ్లను చంపేస్తున్నవి.

ముఖ్యంగా వాహనదారులు రోడ్లపై వెళ్లేటప్పుడు గుంపులుగుంపులుగా సడన్ గా వచ్చి తగలడంతో కింద పడి గాయాలపాలవుతున్నారు.

ముఖ్యంగా బైపాస్ రోడ్డులో టూరిస్టులు, విద్యార్థులు ఉద్యోగస్తులు, బెంగళూరు తిరుపతి తదితర ప్రాంతాల నుండి తెల్లవారుజామున బస్సులు దిగి పట్టణంలోనికి వెళుతుంటే కుక్కలు దాడి చేస్తున్నావని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.



షాద్ నగర్ బైపాస్ లో.."అబ్బో కుక్కలు బాబోయ్ కుక్కలు అంటూ బెంబేలెత్తుతు న్నారు." పౌల్ట్రీ ఫామ్ యజమానులు చనిపోయిన కోళ్లను రోడ్లపై వేయడంతో కుక్కలు గుంపులు గుంపులుగా వచ్చి చనిపోయిన కోళ్లను తినడంతో పిచ్చి కుక్కలు గా మారుతున్నవి అని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో ఏడుస్తూ శబ్దాలు చేస్తున్నాయి అని కొంతమంది తెలిసి తెలియక కుక్కలను పెంచుకొని ఇంట్లో బెల్టుతో కట్టి వేయకుండా వీధిలోకి వదులుతున్నారని, వాటి కోసం వీధి కుక్కలు కాలనీలోకి వస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏ అధికారి కి చెప్పా లో అనే సందిగ్ధం తో ప్రజలు ఉన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు మున్సిపల్ పరిధిలోన కుక్కల బెడద లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మరోసారి మానవత్వాన్ని చాటుకున్న తల్లాడ పోలీసులు..

తల్లాడ ఎస్సై కొండలరావు ఆధ్వర్యంలో గుర్తుతెలియని మహిళ మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి..



**ఖమ్మం / తల్లాడ జూన్ 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** గత రెండు రోజుల క్రితం ఖమ్మం జిల్లా తల్లాడ బస్టాండ్ ఆవరణలో గుర్తుతెలియని మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని ఖమ్మం మార్చురీకి తరలించారు. గత రెండు రోజులుగా ఆ మహిళకు సంబంధించిన కుటుంబసభ్యులు, బంధువులు వచ్చినప్పటికీ వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవటంతో ఖమ్మంలో అన్నం ఫౌండేషన్ సహకారంతో తల్లాడ పోలీసులే ఆమె మృతదేహాన్నికి అంత్యక్రియలు నిర్వహించారు. తల్లాడ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఇటీవల కాలంలో అనేక ప్రమాదాలు, మతిస్థిమితం లేని వారు ప్రమాదవశాత్తు మరణించినా, గాయపడినా తల్లాడ పోలీసులు మానవత్వాన్ని చాటుకున్న ఘటనలు ఉన్నాయి. తల్లాడ ఎస్సై కొండలరావే స్వయంగా దగ్గర ఉండి అనేకమంది రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని కాపాడిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని మహిళ చనిపోతే వాటికి అయ్యే ఖర్చులతో పాటు ఆమెకు అంత్యక్రియలు నిర్వహించి మరోసారి మానవత్వాన్ని చాటుకొని ఆదర్శంగా నిలిచారు. దీంతో తల్లాడ ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బందికి పలువురు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## కొత్త ఐటీడీఏ పిఓను తక్షణమే నియమించాలి. - జి ఎస్ పి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 18,**భద్రాచలం మంగళవారం ఐటీడీఏ ముందు గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ గత పిఓ బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి ఐటి డీఏలో ఉన్న అన్ని యూనిట్ అధికారులను సమన్వయంతో పనిచేసుకుంటూ ముఖ్యంగా ఏజెన్సీలో విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగారని భద్రాచలం ఐటిడిఏ పరిధిలో 23 ఏజెన్సీ మండలాలు ఉన్నాయని ఐటిడీఏ పీఓగా వచ్చే అధికారి కనీసం రెండు సంవత్సరాలు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఐటీడీఏ అంటేనే ఆదివాసీలకు మినీ కలెక్టరేట్ గా భావించి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో నిత్యం ఐటీడీఏ కు ప్రజలు వస్తుంటారని ప్రభుత్వం తక్షణమే ఐఏఎస్ ఆఫీసర్ ను ఐటిడిఏ పిఓగా నియమించి ఆదివాసీల సమస్యలు పరిష్కార మార్గంగా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో వజ్జ్ వాసు చాపల నాగేంద్రబాబు కిష్ట శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

**-టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్**




**చేగుంట జూన్ 18 ( సి కె న్యూస్ ) రిపోర్టర్ .కొండి.శ్రీనివాస్.**దౌల్తాబాద్ మండలంలోని కోనాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలకు కుర్చీలు అందజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఆదర్శ అమ్మ పాఠశాల కమిటీల ద్వార పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, మరమ్మత్తులు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని ప్రభుత్వం అన్ని సదుపాయాలను కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పంచమి గణేష్, ఎన్ఎస్ఐయూ మండల అధ్యక్షుడు పంచమి రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినోద,పంచాయతీ కార్యదర్శి రవీందర్ ఉన్నారు.

## బోనగిరి ఎమ్మెల్యే ని కలిసిన మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**మండల కోర్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 18.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ఈ రోజు మొగిలిపాక గ్రామంలో పలు సమస్యలపై గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నాయకులు మన శాసన సభ్యులు గౌరవనీయులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి మొగిలిపాక గ్రామ అభివృద్ధి పై. పలు అంశాలపై వివరించడం జరిగింది కావున మన ప్రియతమ నాయకుడు (ఎంఎల్ఏ) అనీల్ రెడ్డి మీ గ్రామ సమస్యలపై మంచి మనసుతో స్పందించి మీ గ్రామానికీ అత్యవసర సమస్య మొగిలిపాక నుండి జంగ్గరెడ్డి పల్లి రోడ్డు మరియు వెల్వర్తి చెరువు నుండి వాటర్ పంపింగ్ కొత్త మోటర్స్ అదేవిధంగా మన గ్రామం నుండి పలు గ్రామాలకు బిటి రోడ్స్ .

వివరించడం జరిగింది మరి కొద్దిరోజుల్లో ఈ యొక్క పనులు మొదలుపెట్టడం జరుగుతుందని గ్రామ అభివృద్ధిని అన్ని విధాలుగా ఏర్పాటు చేసుకుందామని వచ్చిన కార్యకర్తలకు మాట ఇచ్చిన బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

కార్యక్రమంలో మామిడి సత్తి రెడ్డి ముద్దసాని రఘుపతి రెడ్డి గ్రామశాక అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు రచ్చ యాదగిరి యాస నిషకర్ రెడ్డి యాస అంజి రెడ్డి ముద్దసాని అశోక్ రెడ్డి నారసింహా రెడ్డి మొగిలిపాక నర్సింహ్మా జక్క ముత్యాలు వెలిసోజు నరేందర్ చారి మచ్చ ముత్యాలు మొగిలిపాక పాపయ్య మచ్చ రాములు ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి చలిచీమల గణేష్ గ్రామశాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలిపాక రాంబాబు కార్యదర్శి చెన్నరం మహేష్ గుండేపురి సత్యం మచ్చ ఏడుకొండలు గారు మర్ల శ్రీశైలం సమస్యలపై గ్రామం నుండి వచ్చినటువంటి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# చౌదరిగూడ ఎంపిడిఓ కార్యాలయం ముందు బాధితుల ఆందోళన

- ఏపిఏం రామస్వామి చెప్పినట్టే వినాలి లేకుంటే వేధింపులే
- టార్చర్ భరించలేక మీడియా ముందుకు బాధితులు.
- రామస్వామి గురించి పూర్తి స్థాయిలో విచారించాలి
- ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేయాలి
- రామస్వామి పై కఠిన చర్యలు తీసుకుని విధుల నుండి తొలగించాలి.
- బాధితులకు మద్దతుగా బీజేపీ నేతలు



**సి కె న్యూస్ :**మహిళలను సమాజంలో గౌరవించాలని ఎప్పటి నుంచో ఉంది.ఆడపిల్లలు ఇంట్లో ఉండొద్దని ఉద్యోగాలు చేయాలని పురుషులతో సమానంగా జీవించాలని ఎన్ని కార్యక్రమాలు జరుగుతున్నాయి.అలాంటి మహిళలు మానసికంగా లైంగికంగా వేధించడం వల్ల తీవ్ర మనస్థాపానికి లోనై టార్చర్ భరించలేక మీడియా ముందుకు వచ్చారు.అంటే వాళ్ల బాధ ఏంటనేది స్పష్టంగా అర్థమవుతుంది.రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడ మండలంలో ఏపీఎం గా విధులు నిర్వహిస్తున్న రామస్వామి తమను కొంతకాలంగా అసభ్య పదజాలలతో మాట్లాడుతూ బూతు మాటలు తిడుతూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని కొంతమంది వివోఏలు చౌదరిగుడా మండల పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఇదే క్రమంలో అతనిని విధుల నుండి పూర్తిగా తొలగించాలని డిస్మిస్ చేయాలని అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని అరెస్టు చేసి రిమాండ్ చేయాలని తమకు రక్షణ కల్పించాలని తము పని చేసుకోవడానికి పూర్తిగా స్వేచ్ఛ కల్పించాలని అతని వల్ల ఈ మండలంలో ఉన్న చాలా మంది వివోఏ లు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని చాలామంది లో లోపల కుమిలిపోతున్నారని బయటికి రావడానికి కుటుంబాలను ఆలోచించి బయటికి రావడం లేదని తాము ధైర్యం చేసి వచ్చామని స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు..అతనిపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.. మాడుగులలో కూడా ఇదే రకంగా ప్రవర్తించాడని అక్కడికి వెళ్లి విచారణ చేస్తే కూడా అతని ఆకృత్యాలు బయటకు వస్తాయని మాడుగులలో ఉన్న కొంతమంది వివోఏలు కూడా తమకు ఫోన్ చేసి ఇతని ప్రవర్తన గురించి చెప్పారని మెసేజెస్ కూడా పంపించారాని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వీరికి భారతీయ జనతా పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతు పలికింది భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూర్ విష్ణు వర్ధన్ రెడ్డి కొనేరి శ్రీనివాస్ మచ్చ సుధాకర్ రావు కురుమయ్య తదితరులు మహిళలకు అండగా నిలిచి ధర్నా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు..

# ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలి.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 18,**కొత్తగూడెం : అంగన్వాడీ సిబ్బబందికి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హమాలను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ అర్బన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గోనెమని మాట్లాడుతూ ఐసిడిఎస్ 1975 ఏర్పడినాటి నుంచి గౌరవ వేతనం పేరుతో అంగనవాడి కేంద్రాలు నిర్వహిస్తున్న చాలీచాలని వేతనాలతో పోషణం భారంగా జీవిస్తున్న అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టీచర్లకు రూ.26,000/- హెల్పర్లకు రూ.21,000/- ఇవ్వాలని అనేక సార్లు పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వ పాలనలో అంగన్వాడీ టీచర్ల సమస్యలపై జిల్లా కలెక్టరేట్లు ముందు 24 రోజులపాటు సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకొస్తే అంగనవాడి టీచర్ల హెల్పర్ల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అంగన్వాడీ టీచర్లకు రూ.18,000/- హెల్పర్లకు రూ.15,000/- వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని ఆరునెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈ ప్రభుత్వం కుడా గత ప్రభుత్వం మాదిరిగానే అంగన్వాడీ టీచర్లు కు సకాలంలో వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుండటంతో సందర్భంగా సిడిపిఓ కార్యాలయాలను ముందు ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచరుకు ఐదు లక్షలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ప్రస్తుతం టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.50,000/- చెల్లింస్తామని జీవో ఇచ్చారని తెలిపారు. ఈ జోవో వలన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అన్యాయం జరుగుతుందని తక్షణమే ఈ జీవోను రద్దుచేసి సమ్మె కాలంలో ఇచ్చిన హామీని తక్షణమే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు టి ఏ థి ఏ తక్షణమే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఇంటికి రాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల్ని తక్షణమే భర్తీ చేయాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రమాదేవి, కనకమ్మ, సరోజ, జానకి, అలివేలు, భాగ్య, రామలక్ష్మి, రజిని, నాగమణి పాల్గొన్నారు.

# నీట్ -2024 ప్రవేశ పరీక్షలో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.

పి డి ఎస్ యు, ఏ ఐ డి ఎస్ ఓ, యు ఎస్ ఎఫ్ ఐ, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 18,**ఈరోజు విద్యార్థి సంఘాల ఐక్యకారచరణ కమిటీ ఆధ్వర్యంలో నీట్ ఫలితాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మరియు నీటి లీకేజ్ కి బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని నీట్ ఏజెన్సీ రద్దు చేయాలని కోరుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు నుండి ఉస్మానియా ఉమెన్స్ హాస్టల్ వరకు దాదాపు 200 మందితో నల్ల గుడ్డ తో ర్యాలీ నిర్వహించి అనంతరం ఉస్మానియా ఉమెన్స్ హాస్టల్ ముందు ఎన్ టీ ఏ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు ఈనెల 4వ తేదీన విడుదలైన విషయం మనందరికి తెలిసిన విషయమే. ఈ పరీక్ష ఫలితాలు నోటిఫికేషన్ నియమ నిబంధనల ప్రకారం ఈనెల 14వ తేదీన విడుదల కావాల్సి ఉండగా పరీక్షల నిర్వహణ లో లోపాలు బయటకు రాకుండా ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు అనగా ఈనెల 4వ తేదీన అట్టహాసం గా విడుదల చేయడం అనేక అనుమానాలకు దారితిస్తున్నాయని , విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు నీట్ యూజీ ప్రవేశ పరీక్షలో ఒక సమాధానం కు నాలుగు మార్కులు అలాగే ఒక తప్పు సమాధానాని కి ఒక్క మార్కు నెగటివ్ ఉంటుంది. కానీ, ఇందులో విద్యార్థులకు చిత్ర విచిత్రమైన మార్కులు వచ్చాయాని కొంత మంది విద్యార్థులకు 718, 719 మార్కులు ఎలా వచ్చాయాని. ఎన్ టి ఎ ఏజెన్సీని ప్రశ్నించారు. యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామని చేతులు ధూళిపెసుకునే ప్రయత్నం చేస్తూ దాటివేసే ధోరణిలో ఉందని, గ్రేస్ మార్కులు కలపాలని నీట్ యూజీ నియమ నిబంధనల లో లేకున్న ఎలా కలిపారని ప్రశ్నించారు. ఇప్పటికే విడుదలైన పరీక్ష ఫలితాలలో ఒకే పరీక్ష కేంద్రంలో ఒకే వరుసగా ఉన్న విద్యార్థిలకు ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తి చూపుతుందన్నదని తెలిపారు, ఒకపక్క ప్రవేశ పరీక్ష పేపర్ లికేజీ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం అలాగే ఎన్టీఎ విచారణ చేపట్టకుండా, విద్యార్థులకు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే కోన్ని చోట్ల జరిగిన మాల్ ప్రాక్టీస్ వలన చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వారు వాపోయారు. రాష్ట్ర స్థాయిల లో జరిగే ప్రవేశ పరీక్షలలో అవినీతి జరుగుతుందిని, ఈ అవినీతిని అరి కట్టాలనే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా ఒకటే పరీక్ష ఉండటం వలన అవినీతిని అరికట్ట వచ్చనే ఉద్దేశంతో 2016లో అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశల కోసం తీసుకువచ్చిన నీట్(నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్) అండర్ గ్రాడ్యుయేషన్ పరీక్షలలో సైతం అవినీతి, అక్రమాలు జరగడం కేంద్ర ప్రభుత్వల చేతకానితనానికి నిదర్శనం అని, అలాగే నీట్ ప్రవేశ పరీక్షను కేవలం హింది, ఇంగ్లీష్ లలో నిర్వహించడం వలన దక్షణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, నీట్ యూజీ పరీక్షను స్థానిక బాషల లో కూడా నిర్వహించి దక్షణాది రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తూ అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నీట్ యూజీ ప్రవేశ పరీక్షను నిర్వహించాలని, అక్రమాలపై వస్తున్న ఆరోపణలను పరిగణలోకి తీసుకుని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కేంద్రీకృత విద్యా వ్యవస్థను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించ వద్దని హెచ్చరించారు. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు హక్కులు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కి బాధ్యత వహిస్తూ నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా నీట్ పరీక్షలు లీకేజీ పై దోషులను కఠినంగా శిక్షించాలని బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి నీట్ పై తమ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించకుంటే , ఆందోళన కార్యక్రమం కొనసాగిస్తామని హెచ్చరించారు. వైద్య విద్యార్థులకు నిర్వహించే పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో పీ డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు వెంకటరెడ్డి ఏ ఐ డి ఎస్ ఓ మల్లేష్ యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి నాయకులు రంజిత్ ,రాజేష్, నిఖిత్, అభిషేక, నాగరాజు, మహేష్, సూర్య ,హరీష్ రాకేష్, శ్రీనాథ్, మమత, మౌనిక స్వప్న, రజిత, లతోపాటు దాదాపు 200 మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

# యల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి..





## హాజరైన వివిధ పార్టీల నాయకులు..

**ఖమ్మం / తల్లాడ జూన్ 18 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, ప్రముఖ పాల వ్యాపారి దగ్గుల వెంకటేశ్వర రెడ్డి పొలంలో యల్లమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన నాగిరెడ్డి సోదరులు కుటుంబ సభ్యులను ఆమె ఆప్యాయంగా పలకరించారు. అదేవిధంగా కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, దగ్గుల రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండలరావు, నాయకులు దుండేటి వీరారెడ్డి, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, పొట్టేటి జనార్దన్ రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లికార్జున రావు, తాళ్ల జోసెఫ్, కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి), పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, వడ్డే రామారావు, పగడాల లచ్చిరెడ్డి, కేతేపల్లి భాస్కరరావు, బొడ్డు వెంకటేశ్వరరావు, రావుల గోపి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ చేయడం నా జన్మ ధన్యమైంది..ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 18 :**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి యాదగిరిగుట్టలో లిప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం స్వాతి నక్షత్రం సందర్భంగా సుమారు 10 వేల మందితో సామూహిక గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. జై బోలో లక్ష్మీనరసింహస్వామి అంటూ,భజనలు చేస్తూ,యధా ఋషి వద్ద నమస్కరించి గిరి ప్రదక్షిణ ముందుకు సాగింది.విగ్రహం వద్ద నమస్కరించి ఈ గిరిప్రదక్షిణ కొనసాగించారుగిరి ప్రదక్షిణ అనంతరం మెట్ల మార్గంలో కొండపైకి చేరుకుని సర్వదర్శనం క్యూలైన్లో ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు.ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందించారు.



# మీడియా రంగానికే వన్నెతెచ్చిన రామోజీరావు.

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 18,**చుంచుపల్లి : మీడియా రంగానికే వన్నెతెచ్చిన రామోజీరావు పలువురికి ఆదర్శమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలం కమ్మవారి కల్యాణ మండపంలో మంగళవారం ఏర్పాటుచేసిన రామోజీరావు సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తొలుత రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ మాట్లాడుతూ సమాచార వ్యవస్థకు ప్రజలు దూరంగా ఉంటున్న పరిస్థితిలో ఈనాడు పత్రికను, ఆ తర్వాత ఈటీవీ ఛానల్లను స్థాపించి మీడియా రంగంలో ప్రత్యేకతను చాటారన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ, చిట్ఫండ్, ఆహార ఉత్పత్తుల సంస్థలు ఏర్పాటుచేసి వ్యాపార రంగంలో దిగ్గజంగా నిలిచాడని, ఆయన స్థాపించిన మీడియా సంస్థలు, వ్యాపార సంస్థలతో లక్షలాదిమంది ఉపాధి పొందుతున్నారని పేర్కొంమరు. మీడియా, వ్యాపార రంగానికి ఆయన ఆదర్శమని కొనియాడారు.

# అన్నదానం కోసం 18 లక్షల రూపాయల విరాళం



**సి కే న్యూస్ (సంపత్) జూన్ 18 :**యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనం కోసం విచ్చేసే భక్తులకు అన్నదానం కోసం హైదరాబాద్ కు చెందిన అజయ శ్రీ హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు నిమ్మగడ్డ రామకృష్ణారావు జ్యోతి దంపతులు మంగళవారం 18 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా గిరిప్రదక్షిణ అనంతరం ఆలయ ఈవో భాస్కరరావు ప్రధానార్చకులు నల్లన్తీగల్ లక్ష్మీ నరసింహ చార్యులులకు చెక్కును అందజేయగా వారు కృతజ్ఞతలు చెప్పారు.

# కమ్యూనిస్టు పార్టీ ద్వారానే దళితులకు ధైర్యం వచ్చింది.....

## కొత్తగూడెం ఎమ్మెల్యే,సిపిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనమనేని సంబశివరావు

సి కే న్యూస్ (సంపత్) జూన్ 18 : దేశంలో దళితులకు కమ్యూనిస్టు పార్టీ ద్వారానే ధైర్యం వచ్చిందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమినేని సాంబశివరావు అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో నిర్వహిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు మొదటి రోజు మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడాతూ ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సమాజంలో దళితులపై ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆ వివక్ష పోవాలంటే లాల్ నీల్ ఒక్కటే మార్గమని ఆ ధైర్యాన్ని ఇచ్చేది మార్క్సిజం అంబేద్కర్ సిద్ధాంతం ఒకటేనని అన్నారు. ఈ సమాజంలో సంపదను సృష్టించే శ్రమైక జీవన విధానంలో మమేకమైన వారే దళితులని సమాజం శ్రమదార అభివృద్ధి జరుగుతుందని తెలిపారు రాజ్యాంగంలో అనేక రకాల హక్కులను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపరచారని ఆ హక్కులన్నీ సాధించడం కోసం పోరాటం ఒక్కటే మార్గమని ఆ పోరాట మార్గంలో కమ్యూనిజం అంబేద్కర్ ఇజం ఆచరించడం ద్వారా పోరాటంలో విజయం సాధిస్తామని అన్నారు..వివక్ష లేని సమాజం సాధించడం కోసం వర్గాలు లేని సమాజాన్ని సాధించడం కోసం మార్క్స్ చూపించిన వర్గ పోరాటం సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చూపించిన కుల రహిత సమాజాన్ని సాధించడం కోసం దళిత హక్కుల పోరాట సమితి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు మూడు రోజులు సాగే ఈ శిక్షణ తరగతులు దళిత సమాజం మార్పు కోసం దోహదపడతాయని ఆశించారు దేశంలో మతోన్మాదం కులం మాదం పెరుగుతున్న ఈ సందర్భంలో సహజంగానే మతం అనే ఒక మత్తు సమాజంలో చొచ్చుకుపోయిందని దాన్ని తొలగించడంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంత ఉందో అంబేద్కర్ వారసుల పాత్ర అంతే ఉందని అంబేద్కర్ మార్క్స్ వారసులుగా దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తలుగా సమాజం మార్పు దిశగా మనమంతా ప్రయాణించాలని కోరారు గత కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తీసుకువచ్చిందని గత ప్రభుత్వంలో పదిహేనులుగా సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లాయని అలా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు పౌరులపై ఉందని అన్నారు అదేవిధంగా విద్య ఉపాధి వైద్యం అవకాశాలను ప్రభుత్వం ఉచితంగా కల్పించిన నాడే వివక్ష అనేది పోతుందని వివక్ష లేని చదువులు కోసం కామన్ స్కూల్ విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు ఈ రోజుల్లో కూడా ఇంకా వివక్ష కొనసాగుతుందని ఆ వివక్షపూరిత సమాజాన్ని మార్చడంలో దళిత హక్కుల పోరాట సమితి కార్యకర్తలు కంకణబద్ధులై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు

దేశంలో మోడీ ప్రభుత్వం లో అనేక రాష్ట్రాలలో ఎస్సీ లపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని మతోన్మాద సంఘ పరివారశక్తులను ఎదుర్కోవడంలో అంబేద్కర్ మార్క్స్ సిద్ధాంతం జోడించి ఉద్యమాలు నడపాల్సిన అవసరం ఉందని ఆ ఉద్యమంలో కమ్యూనిస్టులు దళితులు భాగస్వామ్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు,డి హెచ్ పి ఎస్ గౌరవ అధ్యక్షులు కె ఏసురత్నం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మణ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శిలు యానాల దామోదర్ రెడ్డి,బోలగానీ సత్యనారాయణ, ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏషాల అశోక్, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్ , కొల్లూరు రాజయ్య, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్,యాదగిరిగుట్ట సిపిఐ మండల కార్యదర్శి కళ్ళపెల్లి మహేందర్, బొమ్మలరామారం మండల సెక్రెటరీ అనేమైన వెంకటేశం,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీధర్,వడ్లకొండ భారతమ్మ ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారు మహిళా సమాఖ్య మండల అధ్యక్ష కార్యదర్శులు మునుకుంట్ల నరసమ్మ ఆరే పుష్ప,డిహెచ్పిఎస్ జిల్లా నాయకులు ఎంజాయ్ హేమలత డిహెచ్పిఎస్ యాదగిరిగుట్ట మండల కార్యదర్శి మద్దూరి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అగ్రికల్చర్ డ్రోన్ లను ఉపయోగించండి : జ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం సి కే న్యూస్:గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఈసారి ప్రయోగాత్మకంగా అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగించి, చిక్కుకున్న వారికి రక్షించేందుకు వీలుగా డ్రోన్ ద్వారా తాడును బాధితులకు చేరవేయాలని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళు ,, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న నాలుగు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉ ంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు.

పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉ ంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, తనిఖీలో భాగంగా ఏదైనా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడి క్యాలెండర్ అందుబాటులో లేనియెడల షోకాజ్ నోటీస్ జారీ చేయబడునని వైద్య శాఖ అధికారులకు సూచించారు. 108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని,సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్యసేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు . సింగరేణి, కేటీపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశుసంర్ధక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశు భ్ర పరచడం, డ్రైయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లును అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యాన్నయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఈనెల 21 నాటికి పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో శుభ్రపరచాలని, దానిని ఎంపీడీవో ధ్రువీకరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు మరియుతదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యం అరికట్టడంపై పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం



సంగారెడ్డి జిల్లా సి కే న్యూస్:అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు ఏర్పాటు ఉద్యోగాల కల్పన ప్రాధాన్యమైనప్పటికీ, ప్రమాదాలను నివారించాలని, కాలుష్యాన్ని అరికట్టాలని సంగారెడ్డి ఆర్ డి ఓ వసంతకుమారి అన్నారు. మంగళవారం ఆర్డీవో సమావేశం మందిరంలో పరిశ్రమలలో ప్రమాదాల నివారణ, కాలుష్యం అరికట్టడంపై పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం అయ్యారు,

ఏ సందర్భముగా ఆర్డీవో వసంత కుమారి మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, పరిశ్రమలలో జరిగే ప్రమాదాలపై మాకు డ్రిల్ తో కార్మికులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతి పరిశ్రమలో పటిష్టమైన యంత్రాంగం ఉండాలన్నారు. ప్రమాదాల నివారణతో పాటు కాలుష్యం బారిన పడకుండా, స్వచ్ఛమైన వాతావరణం ఉండేలా పరిశ్రమలు పనిచేయాలని ఆర్డీవో సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమ లేఔట్ దొరకపోవడంతో నివారణ చర్యలు చేపట్టడంలో ఆలస్యం అవుతుందన్నారు. ప్రతి పరిశ్రమ యాజమాన్యం ఆయా పరిశ్రమలలో ప్రమాదకరమైన రసాయనాలు, బాయిలర్లు, పరిశ్రమ నడిచే విధానం లేఅవుట్ పరిశ్రమ ముందు బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఫ్యాక్టరీల ఇన్స్పెక్టర్ లక్ష్మి, 24 పరిశ్రమను ప్రతినిధులు పాల్గొన్నారు

## దివ్యాంగుల పెన్షన్ పెరగడంలో.. దండోరా కృషి మరువలేనిది....

- ఓయు నేత జూపాక వేణు మహాజన్..



ఎల్బీనగర్, సి కే న్యూస్: దివ్యాంగుల సంఘం నాయకులు, మాజీ పీసీసీ చైర్మన్, ప్రస్తుత టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా తమ స్వగృహం మలక్ పేట నందు దివ్యాంగుల పెన్షన్ పెరగడంలో తమ వంతు సహకారం అందించినందుకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూపాక వేణు మాట్లాడుతూ..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏర్పాటులో పార్టీలతో పాటుగా దండోరా తన వంతు సహకారం అందించడం జరిగిందని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు తో వికలాంగుల సంఘం ప్రతినిధులతో కలిసి కృష్ణ భేటీ నిర్వహించారు. మొదటినుండి మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ %డ% విహెచ్పిఎస్ దివ్యాంగుల పక్షాన బలంగా పోరాడుతూ అండగా నిలబడిన విషయాన్ని గుర్తు చేస్తూ ఒక్క మాటలో చెప్పాలంటే “కాళ్లు లేని వాళ్ళ కవాతు అయ్యింది”అని కొనియాడారు. వికలాంగుల పెన్షన్ 3000 నుండి 6000 పెంచాలని కోరడం జరిగింది. ఆ భేటీలో దివ్యాంగులకు 6000 కు పెన్షన్ పెంచాలన్న డిమాండ్ ను కష్టమైనా పూర్తి చేస్తా అని చంద్రబాబు మాట ఇచ్చారు. ఆ ప్రకారమే ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ సైతం కూటమికి సంపూర్ణ మద్దతు తెలిపి సహకరించి గెలిపించుకోవడం జరిగింది, దీనికిగాను నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పెన్షన్ 6000 చేస్తూ నిన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సంతకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు, కృష్ణ మాదిగ లకు వికలాంగుల సంఘం నాయకులకు అభినందనలు జూపాక వేణు మహాజన్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంగం ప్రధాన కార్యదర్శి శివ రతన్, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు గోరే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన రంగాలలో పరస్పర సహకార ఒప్పందం



సి కే న్యూస్:అమెరికా దేశం ఫీనిక్స్ నగరంలోని అరిజోనా స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధులతో హైదరాబాద్ నగర శివారు ఘట్కేసర్ లోని అనురాగ్ యూనివర్సిటీ ప్రతినిధులు ఉన్నత విద్యా మరియు పరిశోధన రంగాలలో పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నారు కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, సిఈవోఎస్. నీలిమ మరియు డైరెక్టర్ (స్ట్రాటజీ) అనురాగ్ పల్లా పాల్గొన్నారు.

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

# బీజేపీ ఎలా ఓడిపోయింది?

ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పాలక పక్షం భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా వచ్చిన ప్రజా తీర్పుగా అర్థం చేసుకోవడం సబబేనా? సబబేనని మాలో ఒకరు (యోగేంద్ర యాదవ్) గట్టిగా వాదించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన సంఖ్యా బలం ఎన్డీఏకు సమకూరింది. అయితే బీజేపీ తన మెజారిటీని కోల్పోవడమే కాదు, ప్రజామోదాన్ని పొందడంలో కూడా విఫలమయింది. ప్రత్యర్థి పక్షం ఏదీ తన దరి దాపుల్లోకి రాని రీతిలో ఏకైక పెద్ద పక్షంగా బీజేపీ ఆవిర్భవించింది. అయితే 400కి పైగా సీట్లను గెలవాలని, 50 శాతానికి పైగా ఓట్లను కైవసం చేసుకోవాలని స్వయంగా నిర్దేశించుకున్న లక్ష్యాల వెలుగులో బీజేపీ సంఖ్యా బలాన్ని పరిశీలించవలసి వున్నది. అంతకంటే ముఖ్యంగా ఎన్నికల ఫలితాలను వాటి రాజకీయ సందర్భంలో చూడవలసి ఉంది. ఈ సార్వత్రక ఎన్నికలలో ధన బలం, మీడియా మద్దతు, ప్రభుత్వ యంత్రాంగం, మరీ ముఖ్యంగా ఎన్నికల సంఘం మొదలైనవన్నీ ప్రతిపక్షానికి వ్యతిరేకంగా ఉన్నాయన్న కఠోర వాస్తవం నేపథ్యంలో బీజేపీ జయాపజయాలను అంచనా వేయవలసి ఉంది.

ఈ అవగాహనకు ఒక సంభావ్య వ్యతిరేక వాదన బీజేపీ ఓట్ల వాటా కథ. పాలక పక్షం ఓట్ల వాటా 37.4 శాతం నుంచి 36.6 శాతానికి మాత్రమే పడిపోయింది. నిజానికి ఇది ఉపేక్షణీయమైనది. ఒడిషాలో బీజేపీ ఆశ్చర్యకరంగా జయపతాక నెగురవేసింది. కేరళలో పలు అవరోధాలను అధిగమించి తన ఉనికిని నెలకొల్పుకున్నది. ఆంధ్ర, పంజాబ్‌లలో తన ఉనికిని మెరుగుపరచుకున్నది. మొత్తం మీద దేశవ్యాప్తంగా తన ఉనికిని సుస్థిరపరచుకోవడంలో బీజేపీ పూర్తిగా సఫలమయింది అన్ని రాష్ట్రాలలోను రెండంకెల శాతంలో ఓట్ల వాటాను సాధించుకున్నది. ఈ వాస్తవాల ప్రాతిపదికన సార్వత్రక ఎన్నికలలో బీజేపీ విజయం సాధించిందని ఆ పార్టీ మద్దతుదారులు వాదిస్తున్నారు. స్వతంత్ర పరిశీలకులు వారితో ఏకీభవించడం లేదు.

రాష్ట్ర స్థాయి ఓట్ల వాటాలను నిశితంగా పరిశీలిస్తే పాలక పక్షాలు కొన్ని ప్రాంతాలలో ఓడిపోయి, మిగతా ప్రాంతాలలో లబ్ధి పొందిన కథ కాదని అర్థమవుతుంది. నిజానికి బీజేపీ పాలక పక్షంగా లేని ప్రతి చోటా ఓటర్లు అక్కడి పాలకపక్షానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ సార్వత్రక ఎన్నికలలో రెండు విభిన్న బీజేపీలు పోటీ చేశాయి. ఒకటి పాలకపక్ష బీజేపీబీ రెండు ప్రతిపక్ష బీజేపీ. పాలకపక్ష బీజేపీ ఈ ఎన్నికలలో తీవ్రంగా నష్టపోగా సవాల్‌దార్ బీజేపీ గణనీయంగా లబ్ధి పొందింది. పాలకపక్షాలు, రాజకీయ ఆధిపత్య వర్గాలకు వ్యతిరేకంగా వేసిన ఓటుతో కొన్ని రాష్ట్రాలలో బీజేపీ బాగా లబ్ధి పొందింది. అయితే బీజేపీకి దక్కిన ఈ లబ్ధి జాతీయ స్థాయిలో ప్రజా తీర్పు ఆ పార్టీకి వ్యతిరేకంగా ఉందన్న వాస్తవాన్ని పాక్షికంగా కప్పిపుచ్చింది దీనివల్ల బీజేపీ దీర్ఘకాలిక లబ్ధి పొందే అవకాశం లేదు.దేశ వ్యాప్తంగా మూడింట రెండు వంతుల నియోజకవర్గాలలో (కచ్చితంగా చెప్పాలంటే 356 సీట్లు) బీజేపీ ప్రాబల్య రాజకీయ పక్షంగా ఉన్నది. రాష్ట్ర పాలక పక్షంగా లేని చోట్ల కూడా అది ఆధిపత్య పార్టీగా ఉన్నది. బీజేపీ ప్రాబల్య నియోజక వర్గాలు పశ్చిమాన మహారాష్ట్ర, గుజరాత్ నుంచి తూర్పున బిహార్, జార?ండ్ దాకా విస్తరించి వున్నాయి. బీజేపీ ప్రస్తుతం పాలకపక్షంగా లేని కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లు కూడా ఈ పరిధిలోకి వస్తాయి. ఈ రాష్ట్రాలలో తీవ్ర నష్టాలను చవి చూసింది. దాని రాజకీయ గుత్తాధిపత్యానికి తీవ్ర విఘాతమేర్పడింది. గత సార్వత్రక ఎన్నికలలో గెలుచుకున్న 271 నియోజకవర్గాలలో 75ను ఈ సారి కోల్పోయింది అయితే మిగతా రాష్ట్రాలు, ప్రాంతాలలో (187 సీట్లు) బీజేపీ పాలక పక్షాల, రాజకీయ ఆధిపత్య వర్గాల వ్యతిరేక శక్తిగా ఎన్నికల గోదాలోకి దిగింది. అధికారంలో ఉన్న లేదా ప్రాబల్య రాజకీయ పక్షాలను సవాల్ చేసింది. ఒడిషాలో బిజూ జనతాదళ్, ఆంధ్రలో వైసీపీ, బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీని బీజేపీ సవాల్ చేసింది. ఇలా ఆయా రాష్ట్రాలలోని పాలక పక్షాలను సవాల్ చేయడం ద్వారా బీజేపీ లబ్ధి పొందింది. ఈ 187 సీట్లలో గతంలో గెలుచుకున్న వాటి కంటే ఈ సారి 12 సీట్లను అదనంగా కైవసం చేసుకున్నది. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే బీజేపీకి 6 శాతం ఓట్లు పెరిగాయి. ఈ మొగ్గు జాతీయ స్థాయిలో ఓట్ల వాటా తగ్గుదలను 1 శాతం మేరకు నివారించింది.

బీజేపీ ఓట్ల వాటా పైకి కనిపించిన దాని కంటే అధ్వాన్నంగా ఉన్నది. 2019లోను, 2024లోను పోటీ చేసిన నియోజకవర్గాలు 399 ఉన్నాయి. వీటిలో 274 నియోజకవర్గాలలో ఓట్ల శాతం బాగా పడిపోయింది. మహారాష్ట్ర, రాజస్థాన్, బిహార్, జార?ండ్, హర్యానా, హిమాచల్, పంజాబ్, జమ్ము%-%కశ్మీర్‌లలో బీజేపీ పోటీ చేసిన అన్ని నియోజకవర్గాలలోను ఆ పార్టీ ఓట్ల వాటా తగ్గిపోయింది. యూపీలో రెండు స్థానాలలో మినహా మిగతా నియోజకవర్గాలు అన్నిటిలోను బీజేపీ ఓట్ల వాటా గణనీయంగా తగ్గింది 20 శాతానికి పైగా ఓట్లతో గెలిచిన స్థానాల సంఖ్య 151 నుంచి 77కి తగ్గిపోయింది. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ముఖాముఖీ పోటీ జరిగిన 215 స్థానాలలో బీజేపీకి పడిన ఓట్ల పెరుగుదలను చూద్దాం. గత సార్వత్రక ఎన్నికలలో ఈ నియోజకవర్గాలలో 90 శాతానికి పైగా కైవసం చేసుకున్నది. ఈ సారి బీజేపీ 153 స్థానాలలో మాత్రమే విజయం సాధించింది. 62 స్థానాలను కాంగ్రెస్‌కు కోల్పోయింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఈ నియోజకవర్గాలలో బీజేపీ వ్యతిరేక ఓట్లు 5.5 శాతం పెరిగాయి. ఇది బీజేపీకి తీవ్ర పరాజయమని చెప్పక తప్పదు.

బీజేపీ పాలకపక్షంగా ఉన్న రాష్ట్రాలలో ఆ పార్టీ పోటీ చేసిన స్థానాలలో దానికి వ్యతిరేకంగా పడిన ఓట్ల శాతం గణనీయమైన స్థాయిలో ఉన్నది. ఈ నెగెటివ్ ఓటు రాజస్థాన్‌లో 12 శాతం, హర్యానాలో 12 శాతం, హిమాచల్‌లో 13 శాతం మేరకు ఉన్నది. ఇదే రాష్ట్రాలలో బీజేపీ గత అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందింది. అయితే ప్రస్తుత ఎన్నికలలో రాజస్థాన్, హర్యానాలలోని కొన్ని ప్రాంతాలలో బీజేపీ పట్ల తీవ్ర వ్యతిరేకత పెరిగిపోవడంతో ఆ పార్టీ గణనీయమైన సంఖ్యలో సీట్లను కోల్పోయింది. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తీవ్రంగా నష్టపోయింది ఈ రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా పడిన ఓట్ల శాతం (6.8శాతం), దాని ఇరుగు పొరుగు రాష్ట్రాలలో నమోదైన బీజేపీ వ్యతిరేక ఓటుతో ఇంచుమించు సమరీతిలో ఉండడం గమనార్హం. బీజేపీ వ్యతిరేక ఓటు బిహార్‌లో 6.9 శాతం మేరకు, జార?ండ్‌లో అది 7 శాతం మేరకు ఉన్నది.బీజేపీ ఓట్ల వాటాలో స్వల్పస్థాయి తగ్గుదల కర్ణాటక, అస్సోం, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లో చోటుచేసుకున్నది. ఈ అన్ని రాష్ట్రాలలో (కర్ణాటక మినహా) పాలకపక్షం తన సీట్లను చాలావరకు కాపాడుకోగలిగింది. కర్ణాటకలో బీజేపీ వ్యతిరేక ఓటు కొన్ని ప్రాంతాలలో మాత్రమే కేంద్రీకృతమైనప్పటికీ బీజేపీ చాలా సీట్లను కోల్పోయింది. పాలకపక్ష బీజేపీ నష్టపోని రాష్ట్రాలు గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మాత్రమే. ఈ రాష్ట్రాలలో ప్రతిపక్షం బలహీనంగా ఉండంతో బీజేపీ లబ్ధి పొందింది. బీజేపీ ఓట్లను కొల్లగొట్టడంలో ప్రతిపక్షం పూర్తిగా విఫలమయింది.

బీజేపీ ప్రతిపక్ష పాత్ర నిర్వహించిన రాష్ట్రాలలో పాలకపక్షాల పట్ల వ్యతిరేకత జాతీయ పాలకపక్షానికి సానుకూలంగా పరిణమించింది. తెలంగాణలో బీఆర్‌ఎస్ పరోక్ష మద్దతు కారణంగా బీజేపీ తన ఓట్ల వాటాను 15.7 శాతం మేరకు అదనంగా పెంచుకున్నది. ఒడిషాలో 7 శాతం అదనపు ఓట్ల పెరుగుదలతో అత్యధిక లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడంతో పాటు ఆ రాష్ట్రంలో అధికార పీఠాన్ని కూడా కైవసం చేసుకుంది. కేరళలో 3 శాతం అదనపు ఓట్ల పెరుగుదలతో ఆ రాష్ట్రంలో తన మొదటి లోక్‌సభా స్థానాన్ని బీజేపీ గెలుచుకున్నది. తమిళనాడు, పంజాబ్‌లలో ఒక కీలక భాగస్వామ్య పక్షాన్ని కోల్పోయిన కారణంగా ఆ మాజీ మిత్రపక్షానికి అనుకూలంగా ఉండే సామాజికవర్గాల మద్దతును బీజేపీ కోల్పోయింది. ఆ రాష్ట్రాలలో గతంలో కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేసిన కారణంగా బీజేపీ తన ఓట్ల వాటాను మొత్తంగా పెంచుకున్నప్పటికీ విడివిడి నియోజక వర్గాలలో దాని ఓట్ల వాటా స్వల్పంగా తగ్గిపోయింది. ఈ ధోరణికి పశ్చిమ బెంగాల్ ఒక మినహాయింపుగా కనిపిస్తున్నది. ఈ రాష్ట్రంలో పాలక తృణమల్ కాంగ్రెస్‌ను బీజేపీ గట్టిగా ఎదుర్కొన్నది. అయితే ఓట్ల వాటాలో 1.3 శాతాన్ని కోల్పోయింది. అసెంబ్లీ ఎన్నికలలో ఎదురైన పరాజయం నుంచి బీజేపీ ఇప్పటికీ కోలుకోలేదని ఆ ఓట్ల వాటా తగ్గుదల స్పష్టం చేసింది.భారతీయ జనతా పార్టీ ప్రజామోదాన్ని పొందిందా అన్నది ఈ సార్వత్రక ఎన్నికల అసలు ప్రశ్నగా చెప్పి తీరాలి. 400కు పైగా సీట్లను, 50 శాతానికి పైగా ఓట్లను గెలుచుకోవాలన్న లక్ష్యాన్ని బీజేపీ తనకుతాను నిర్దేశించుకున్నది. ఆ రికార్డు స్థాయి సీట్లు, ఓట్లు సాధిస్తాననే ఆత్మవిశ్వాసాన్ని ఆ పార్టీ పదేపదే వ్యక్తం చేసింది. ఎన్నికల షెడ్యూలును ప్రకటించక ముందే బీజేపీనే మళ్లీ విజేత అని సర్వత్రా భావించడం జరిగింది. ఆ పార్టీ శ్రేణులకైతే ఈ విషయంలో ఇసుమంత సందేహం కూడా లేదు. బీజేపీ ప్రత్యర్థి పక్షాల సంఖ్యా బలం గురించి ఎవరూ పట్టించుకోలేదు. బీజేపీ మిత్రపక్షాల సంఖ్యా బలంపై కూడా ఎవరూ శ్రద్ధ చూపలేదు మోదీ, ఆయన పార్టీ కేంద్రంగా జరిగిన అధికార క్రీడలో ఆ అంశాలన్నీ యాదృచ్ఛికమైనవేనని భావించడం జరిగింది. బీజేపీ భవిష్యత్తుకు సంబంధించిన నిజమైన ప్రశ్న: పాలకపక్ష బీజేపీని ప్రతిపక్ష బీజేపీ ఎలా రక్షించగలుగుతుంది? బీజేపీ ఎదుగుదలకు ఆస్కారమున్న రాష్ట్రాలు ఇప్పుడు ఎన్నో లేవు. వివిధ రాష్ట్రాలలో పాలకపక్షాలను సవాల్ చేసిన రాజకీయ శక్తిగా బీజేపీకి సమకూరిన సానుకూలతలు సుదీర్ఘకాలం పాటు కొనసాగవు. ఇది స్పష్టం. వెన్వెంటనే కాకపోయినా సమీప భవిష్యత్తులో, కాంగ్రెస్‌కు పట్టిన గతి తనకు పట్టకుండా ఉండేందుకు దోహదం చేసే మార్గాలను పాలకపక్ష బీజేపీ కనుగొనవలసి ఉన్నది. పైగా నరేంద్ర మోదీ ప్రజాకర్షణ శక్తి క్షీణించిపోతున్న తరుణమిది. తిరుగులేని భవిష్యత్తును నిర్మించుకునే విషయంలో బీజేపీకి ప్రస్తుత సార్వత్రక ఎన్నికలు అంతగా నమ్మకాన్ని, భరోసాను ఇవ్వలేవు.

# పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

## జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం

## రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం

## ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి



కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి**

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

**ఒత్తిడి:** తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**బరువు**

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

**కాలుష్యం**

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.

**వ్యాయామాలు:** క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

## ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు

## తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి

## హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నోలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

**పరిమాణం**

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

**మెనూ**

ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.

**రాత్రి నిద్ర**

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

**మధుమేహం ఉన్నా అంతే..**

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.



రుహానీ శర్మ మెస్మరైజింగ్ ఫోటోషూట్

# అంజలికి అదృష్టం కలిసి వస్తుందా..?



2006 లో ఫోటో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన రాజోలు అమ్మాయి అంజలి ఆ సినిమా తర్వాత తమిళంలో వరుస సినిమాలు చేసి మెప్పించింది. తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో నటించిన తర్వాత మళ్లీ 2013లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాతో తెలుగులో చేసింది. ఆ సినిమాలో సీత పాత్రకు అంజలి అభినయం ప్రేక్షకులను బాగా మెప్పించింది. ఆ తర్వాత రవితేజ బలుపు చేసిన అంజలి ఆ సినిమాతో కూడా హిట్ అందుకుంది. తెలుగులో చేస్తూనే తమిళంలో కూడా నటిస్తూ వచ్చింది అంజలి. 2014లో గీతాంజలి సినిమాలో నటించిన అంజలి ఆ సినిమాతో హిట్ అందుకుంది. అంతకుముందు మసాలా మూవీలో కూడా చేసింది. తెలుగులో స్పెషల్ సాంగ్స్ లో కూడా చేస్తూ వచ్చిన అంజలి లేటెస్ట్ గా గీతాంజలి మళ్లీ వచ్చిందితో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 10 ఏళ్ల క్రితం వచ్చిన గీతాంజలి సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. కోనా వెంకట్ నిర్మించిన ఈ సినిమాలో అందులో నటించిన వారంతా ఈ సినిమాలో ఉన్నారు. ఈ సినిమా ప్రచార చిత్రాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై అంజలి భారీ హోప్స్ పెట్టుకుంది. అంజలి నటించిన 50వ సినిమాగా గీతాంజలి మళ్లీ వచ్చింది క్రేజ్ తెచ్చుకుంది.అయితే ఈ సినిమాతో పాటుగా విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో కూడా ఛాన్స్ అందుకుంది అంజలి. ఆ సినిమాతో కూడా అమ్మడు మరోసారి ప్రేక్షకుల దగ్గరకు చేరే అవకాశం ఉంటుంది. వీటితో పాటుగా రాం చరణ్ గేమ్ చేంజర్ లో కూడా అంజలి ఛాన్స్ అందుకుంది. తెలుగు అమ్మాయిగా ముందు తమిళంలో సత్తా చాటిన అంజలి మళ్లీ ఇప్పుడు వరుస తెలుగు సినిమాలతో తిరిగి ఫాం లోకి వస్తుంది. తనదైన శైలిలో నటిస్తూ మెప్పిస్తున్న అంజలి సరైన సినిమా పడితే మళ్లీ తన సత్తా చాటుతుందని ప్రూవ్ చేస్తుంది. మరి రాబోతున్న అంజలి సినిమాలు ఆమె కెరీర్ కు ఎంత హెల్ప్ అవుతాయన్నది చూడాలి. హర్రర్ థ్రిల్లర్ జోనర్ లో ఎంటర్టైనర్ గా రాబోతున్న గీతాంజలి మళ్లీ వచ్చింది సినిమా మరోసారి ప్రేక్షకులను నవ్విస్తూ భయపెట్టించేందుకు వస్తుంది. ఈ సినిమా ట్రైలర్ తోనే సినిమాపై హైప్ ఏర్పడేలా చేశారు మేకర్స్. గీతాంజలి హిట్ అంజలి కెరీర్ కి హెల్ప్ అవ్వగా 10 ఏళ్ల తర్వాత గీతాంజలి మళ్లీ వచ్చింది ఈ సీక్వెల్ మరోసారి అంజలికి బూస్టింగ్ ఇస్తుందేమో చూడాలి.



ప్రతి ఫ్రేమ్‌లో రష్మీ గౌతమ్ ఆకర్షణ

# నభా నటేష్.. ఏంటీ అందాల మాయ



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎక్కువగా కన్నడ భామల ఆధిపత్యం ఉంటుంది. కేవలం తెలుగు ఇండస్ట్రీని మాత్రమే కాకుండా ఇండియన్ సిల్వర్ స్క్రీన్ ని రూల్ చేసిన ఎంతో మంది హీరోయిన్స్ కర్ణాటక నుంచి వచ్చినవారే. ఐశ్వర్యారాయ్, శిల్పాశెట్టి, దీపికా పదుకునే లాంటి బాలీవుడ్ స్టార్స్ కన్నడ గడ్డ నుంచి గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టినవారే. తెలుగులో సక్సెస్ అయిన సౌందర్య, అనుష్కశెట్టి, పూజా హెగ్డే లాంటి టాప్ హీరోయిన్స్ అక్కడి నుంచే వచ్చారు.వీరిలాగే గ్లామర్ హీరోయిన్ గా తనదైన అందం, ఆకర్షణతో అవకాశాలు పెంచుకుంటున్న భామ నభా నటేష్. నన్ను దోచుకుందువటే సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ ఇస్మార్ట్ శంకర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. తరువాత వరుసగా అవకాశాలు అందుకుంటూ వచ్చింది. అయితే ఆమె కెరియర్ లో ఇస్మార్ట్ శంకర్ మాత్రమే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. నభా నటేష్ చివరిగా మ్యాస్ట్రో మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తరువాత రోడ్డు ప్రమాదానికి గురికావడంతో రెండేళ్ల పాటు సినిమాలకి దూరమైంది. మరల గత కొంతకాలంలో హాట్ ఫోటోషూట్ లతో సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది. ఇన్ స్టాగ్రామ్ లో రెగ్యులర్ గా హాట్ హాట్ ఫోటోలు షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి కావాల్సిన వినోదాన్ని అందిస్తోంది. ఈ అమ్మడు గ్లామర్ షోకి ఫిదా అయిపోయిన దర్శక నిర్మాతలు మరల నభా నటేష్ పై దృష్టి పెట్టారు.

దీంతో ఈ బ్యూటీకి అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ప్రియదర్శికి జోడీగా డార్లింగ్ మూవీలో నటిస్తోంది. రీసెంట్ గా ఈ మూవీ టీజర్ రిలీజ్ అయ్యింది.

డార్లింగ్ సినిమాతో సూపర్ హిట్ కొట్టి గ్రాండ్ గా రీ ఎంట్రీ ఇవ్వాలని నభా నటేష్ ఆశపడుతోంది. ఇదిలా ఉంటే ఈ అమ్మడు తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో మరోసారి హాట్ ఫోటోలని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలలో నభా నటేష్ బ్లాక్ కలర్ లాంగ్ ఫ్రాక్ తో అద్దం ముందు నిలబడి వయ్యారంగా ఫోజులు ఇస్తోంది. అద్దంలో నభా అందాల ప్రతిబింబం కుర్రాళ్ళకి కునుకు లేకుండా చేసేలా ఉందనే మాట వినిపిస్తోంది. ఈ ఫోటోని 87,129 మంది వీక్షించడం విశేషం. వెండితెరపై ఈ సుందరి అందాలని చూడటానికి ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ ఏడాదిలోనే రానున్న డార్లింగ్ మూవీ ఆమెకు ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.